www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 2 మే 2025



తిరుమలలో వర్షంతో ఉపశమనం

ప్రజాశక్తి - తిరుమల

తిరుమలలో గురువారం సాయంత్రం అర్ధగంటసేపు కురిసిన వర్షానికి యాత్రికులు సేద తీరారు. గత కొన్నాళ్లుగా వేసవి ప్రభావంతో అల్లాడిపోయిన యాత్రికులు, స్థానిక యజమాన దారులు వేసవి తాపం నుండి ఉపశమనం పొందారు. గురువారం సాయంత్రం 4.30గంటల ప్రాంతంలో ఒక్కసారిగా వర్షం వేగమందుకుంది. శ్రీవారి ఆలయం, తిరుమల బస్టాండు, సి.ఆర్.ఓ అతిథి గృహం కేటాయింపు ప్రాంతం, లడ్డు కౌంటర్లు, వైకుంఠం క్యూ ప్రాంతాల్లో యాత్రికులు తడుస్తూనే వేసవి ఉపశమనం పొందారు. సాయంత్రం నుండి తిరుమల మొత్తం చల్లగా మారి ఆహ్లాదకరంగా మారింది. రోడ్లపై నీరు పలు ప్రాంతాల్లో నిలిచి పోవడంతో ఆరోగ్యశాఖ సిబ్బంది నీటిని సకాలంలో తొలగించారు.

శ్రామికశక్తి తోడుగా..

ఎర్రజెండా నీడలో..!

తిరుపతి సిఐటియు కార్యాలయంలో..

ఘనంగా 'మేడే' వేడుక

'కనీస వేతనం' మన 'హక్కు'

కార్మిక హక్కులను రక్షించుకుందాం

పని గంటలు పెంచితే పోరాటమే..

సభలు, ఆవిష్కరణలు, ర్యాలీలు

మేడే పురస్కరించుకుని పని ప్రాంతాలన్నీ ఎర్రజెండా రెపరెపలతో ఎర్రబారింది.. కార్మికవర్గాలు నూతనోత్సాహంతో ఎర్రషర్టులు, చీరలు ధరించి జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు... 'కార్మికవర్గం పోరాడి సాధించుకున్న హక్కులను రక్షించుకుందాం' అని ప్రతినబూనారు. పని గంటలు పెంచి కార్మికవర్గంపై పనిభారం మోపితే పోరాటాలతో సమాధానం ఇవ్వాలని నేతలు కార్మిక శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లావ్యాప్తంగా మేడే వేడుక పండుగ వాతావరణంలో జరిగింది. సభలు, ఎర్రజెండా ఆవిష్కరణలు, ర్యాలీలు, అన్నదానాలతో కార్మిక కర్షక హడావిడి రోజంతా కనిపించింది.

వెంకటగిరిలో...

ప్రజాశక్తి - తిరుపతి టౌన్,యంత్రాంగం

తొలుత తిరుపతి సిఐటియు కార్యాలయంలో ఉదయం 7 గంటలకు ఎర్రజెండాను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు మునిరాజ ఆవిష్కరించారు. సిఐటియు నాయకులు ఎస్.జయచంద్ర అధ్యక్షత వహించారు. కందారపు మురళి మాట్లాడుతూ 139వ మేడేను కార్మికవర్గం దేశవ్యాప్తంగా దీక్షాదినంగా జరుపుకుంటోందని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్‌కోడ్‌లుగా మార్చిందని గుర్తు చేశారు. లేబర్‌కోడ్‌లు పార్లమెంట్‌లో ఆమోదం పొందడానికి వైసిపి, టిడిపి మద్దతు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. దేశంలోని కార్మికవర్గానికి వైసిపి, టిడిపిలు బిజెపితో కలిసి ద్రోహం చేశాయన్నారు. 139 ఏళ్ల కిందట పని గంటల కోసం కార్మిక వర్గం సాగించిన పోరాటం, వారు చేసిన బలిదానాలు, త్యాగాలను అపహాస్యం చేసే రీతిలో మోడీ ప్రభుత్వం 12 గంటల పని విధానాన్ని తీసుకువచ్చిందని మురళి అన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ మే 20వ తేదీన దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఆధ్వర్యంలో, రైతు సంఘాల మద్దతుతో సమ్మె జరగనుందని, తిరుపతి జిల్లాలోని యావత్ కార్మిక వర్గం, రైతాంగం ఈ సమ్మెలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

సిఐటియు జిల్లా కార్యాలయంతో పాటు రుయా ఆసుపత్రి, స్విమ్స్, బర్డు, యూనివర్సిటీలు, ఆటో స్టాండ్‌లు, బిల్డింగ్ కార్మికుల కేంద్రాలు, హాకర్స్ సెంటర్లలో సిఐటియు పతాకాలను నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మే 20 తేదీన జరిగే సమ్మె పుస్తకాలను ఆవిష్కరిస్తూ మేడే ప్రతిజ్ఞను కార్మికులు చేశారు. ఈ కార్యక్రమాల్లో సిఐటియు జిల్లా, నగర నేతలు టి సుబ్రమణ్యం, వేణుగోపాల్, మాధవ్, సాయి లక్ష్మి, అవనిగడ్డ పద్మజ, రఫీ, లక్ష్మీనారాయణ, రెడ్డప్ప, వి ఎస్ మణ్యం, ఎన్ డి శ్రీనివాసులు, చిన్నా, బుజ్జి, బాలాజీ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆఫ్ తిరుపతి గరుడాద్రి అధ్యక్షులు మక్కిన భాస్కర్ ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్ఎదురుగా నిర్వహించిన మేడే కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ శ్రీనివాసులు ద్వారా వందమంది కార్మికులకు టీషర్టులు, పండ్లు పంపిణీ చేశారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో ఔట్‌సోర్సింగ్ కార్మికుల యూనియన్ కార్యదర్శి మురగయ్య జెండాను ఆవిష్కరించారు. జేఏసి ఛైర్మన్ గండికోట నాగ వెంకటేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి జయచంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్‌రవి, అశోక్‌కుమార్, సాయిలక్ష్మి పాల్గొన్నారు. యూనివర్సిటీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సుప్రీం తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. వెటర్నరీ యూనివర్సిటీలో అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఆప్కాస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.చిన్నబాబు పాల్గొన్నారు. టిటిడి ఎస్‌డబ్ల్యుఎఫ్ సిఐటియు ఆధ్వర్యంలో ఓల్డ్ పెన్షన్ స్కీం అమలు చేయాలంటూ జెండా ఆవిష్కరణ చేసినట్లు గౌరవాధ్యక్షులు గోల్కొండ వెంకటేశం తెలిపారు. టూరిస్ట్ గైడ్స్ ఆధ్వర్యంలో తిరుచానూరు దగ్గర ఉన్న

సూళ్లూరుపేటలో..

మామిడికాయల మండీ వద్ద మజ్జిగ పంపిణీ చేశారు. గంగయ్య, బాబు, శుభహాన్ పాల్గొన్నారు.బాలాజీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు తంగవేలు జెండాను ఆవిష్కరించారు. కుప్పం శేఖర్, అల్లాబక్షు, చిరంజీవి పాల్గొన్నారు.

తిరుపతిలో ఎఐటియుసి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈఎస్ఐ ఆస్పత్రిలోనూ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.శ్యాంబాబు జెండా ఎగురవేశారు. సీనియర్ డాక్టర్లు కెశ్రీధర్, కె.పద్మావతి, జి.శివమహేశ్వర పాల్గొన్నారు.

- సూళ్లూరుపేటలో... సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. సిఐటియు కార్యాలయం నుంచి బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. వందవాసి నాగరాజు మాట్లాడుతూ మేడే పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దామని, మత విద్వేషాలను, ప్రాంతీయ విబేధాలను రెచ్చగొడుతున్న పాలకుల విధానాలకు వ్యతిరేకంగా పోరాడదామని పిలుపునిచ్చారు. నాయకులు చంద్రశేఖర్, సుంకర అల్లెయ్య, పద్మనాభయ్య, పి.మనోహరం, కె.లక్ష్మియ్య, సి.సుధాకర్, మేకల హైమ పాల్గొన్నారు.

టిటిడి ఎస్‌డబ్ల్యుఎఫ్

- నాయుడుపేటలో... వెదనపర్తి సుందర్ రామిరెడ్డి భవన్‌లో జెండాను ఆవిష్కరించారు. కార్మిక చట్టాల బుక్‌లెట్స్‌ను విడుదల చేశారు. అంబేద్కర్ బొమ్మ వరకూ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు నాయకులు ఆర్.లక్ష్మి, మహేష్‌బాబు, శివకవి ముకుంద పాల్గొన్నారు

- గూడూరు టౌన్‌లో... సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద మేడే ప్రతిజ్ఞాపత్రం చదివారు, లేబర్‌కోడ్‌ల బుక్‌లెట్లను ఆవిష్కరించారు. నాయకులు జోగి

తిరుపతిలో...

శివకుమార్, టి.వెంకట రామిరెడ్డి, బివి రమణయ్య, పుట్టా శంకరయ్య, సేలం శేఖరాచారి పాల్గొన్నారు. ఆయా సెంటర్లలో మజ్జిగ, రస్నా ప్యాకెట్లను అందజేశారు. చెన్నూరు గ్రామంలో ప్రాంతీయ కమిటీ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, గుర్రం రమణయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. గూడూరు రైల్వేస్టేషన్‌లో ఆటో కార్మికుల ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ మాస్టర్ పి.వెంకటేశ్వరరావు చేతుల మీదుగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎఐఇఎ బ్రాంచి అధ్యక్షులు మనోజ్‌కుమార్, కార్యదర్శి ఎన్.శివకుమార్ ఆధ్వర్యంలో జరిగింది. కోటలో సీనియర్ నాయకులు కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.

- శ్రీకాళహస్తిలో... సిఐటియు కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కూరగాయల మార్కెట్, గుడివీధి, వేడాం ఆటో యూనియన్, ఐసిడిఎస్ సిబ్బంది, తంగేళ్లపాలెం లారీ, టిప్పర్ అసోసియేషన్, తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బోనుపల్లి యువత ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. నాయకులు మోహన్‌బాబు, శ్రీనివాసులు, పెనగడం గురవయ్య, షరీఫ్, వెంకటేష్ పాల్గొన్నారు. పేదలకు అన్నదానం చేశారు. ఏర్పేడు, పాపానాయుడుపేట గ్రామ కూడళ్లలో మాజీ సర్పంచి తంబా సుబ్రమణ్యం, సిఐటియు నాయకులు రంగయ్య, కరీముల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు.

- సత్యవేడులో.. మండలంలోని పేరడం, మదనంబేడు శాఖల ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేసి, మిఠాయిలు పంచిపెట్టారు. కెవిబిపురంలో అంగన్‌వాడి జిల్లా ఇన్‌ఛార్జి కార్యదర్శి రాజేశ్వరి జెండా ఎగురవేశారు. వరదయ్యపాలెంలో వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బిఎన్ కండ్రిగలో సీనియర్ నాయకులు ఎం.ధనంజయులు జెండా ఎగురవేశారు. నాగలాపురంలో మురగేష్ ఎర్రజెండా ఎగురవేసి స్వీట్లు పంచిపెట్టారు. పిచ్చాటూరురులో వ్య.కాసం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ ఆధ్వర్యంలో జరిగింది. అంగన్‌వాడీలు ఇంద్రాణి, కృష్ణవేణి, కల్యాణి పాల్గొన్నారు.

- వెంకటగిరి టౌన్‌లో.. మున్సిపల్ కార్యాలయం నంఉచి తహశీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఎపిపి ప్రకృతికుమార్ పాల్గొని అమూల్యమైన సందేశం ఇచ్చారు. సిఐటియు జిల్లా నాయకులు వడ్డిపల్లి చెంగయ్య నాయకత్వం వహించారు. స్వరూపరాణి, ఎ.మంజుల, వరలక్ష్మి, సుభాషిణి, రోజా, లీలావతి, సుబ్రమణ్యం, రాజయ్య పాల్గొన్నారు.

- పుత్తూరు టౌన్‌లో.. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ నిర్వహించారు. సిఐటియు నాయకులు ఆర్.వెంకటేష్, మునిరాజా నాయకత్వం వహించారు. ఎల్ఐసి యూనియన్ కార్యదర్శి లక్ష్మణ్‌కుమార్; అంగన్‌వాడి నాయకులు విజయ్‌కుమారి, మునికుమారి పాల్గొన్నారు.

- పాతాలలో.. బాలాజీ ఆటోస్టాండ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి, చలివేంద్రాన్ని ప్రారంభించారు. రైతుసంఘం జిల్లా కార్యదర్శి పి.హేమలత, ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ ఆధ్వర్యంలో ఇ.మధుసూదన్‌రావు, పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో సర్పంచి కస్తూ జెండాలను ఎగురవేశారు.

శ్రీకాళహస్తిలో...

రేణిగుంటలో...

పుత్తూరులో..

పిచ్చాటూరులో..

గూడూరులో..

నాయుడుపేటలో..

'మరిన్ని మండలాల ఫోటోలు 'ఈపేపర్‌లో...)

తమ భూముల్లో సర్వే చేయరాదని రైతుల నిరసన

బలవంతపు భూసర్వే ఆపాలని రైతుల నిరసన

కొల్లడం, రాళ్లకుప్పం గ్రామాల్లో ఉద్రిక్తత

పెట్రోల్ పోసుకుంటామని మహిళల హెచ్చరిక

త్వరలో గ్రామసభలు నిర్వహిస్తామని హామీ

ప్రజాశక్తి - సత్యవేడు

మండలంలో ఎపిఐఐసి ప్రత్యేక ఆర్థిక మండలి రెండో విడత భూసేకరణలో ఎల్‌జి కంపెనీ కోసం ప్రారంభించిన భూసర్వే ఆపాలని కొల్లడం గ్రామ రైతులు అడ్డుకుని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. నోటిఫైడ్ భూముల్లో సర్వే చేసేందుకు జిల్లా సర్వే అధికారి అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో 20 మంది సర్వేయర్లతో కూడిన బృందం గురువారం కొల్లడం గ్రామానికి చేరుకుంది. ఎలాంటి అధికారిక ప్రకటనలు లేకుండా, రైతుల అనుమతి లేకుండా భూములను సర్వే చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రైతులు పెట్రోల్ సీసాలతో వచ్చి సర్వే ఆపకుంటే తాము ఆత్మహత్య చేసుకుంటామని, తమ పిల్లల భవిష్యత్, తమ జీవనాధారం ఈ పొలాలేనని పేర్కొన్నారు. గ్రామసభలు నిర్వహించకుండా దౌర్జన్యంగా తమ పొలాలను ఎలా తీసుకుంటారని మండిపడ్డారు. ఒకదశలో రైతులు సర్వేయర్లపై తిరగబడడంతో సర్వేయర్లు వాహనాల్లో వెనుదిరిగారు. రాళ్లకుప్పం గ్రామంలో సర్వేయర్లు మరలా భూముల్లోకి ప్రవేశించి సర్వే కొనసాగిస్తారేమోననే అనుమానంతో కొల్లడం రైతులు అక్కడకు చేరుకుని గంటసేపు శ్రీకాళహస్తికి వెళ్లే రహదారిపై బైఠాయించి దిగ్బంధం చేశారు. సమాచారం అందుకున్న సత్యవేడు ఇన్‌ఛార్జి తహశీల్దార్ రాజశేఖర్, శ్రీసిటి డిఎస్‌పి పైడేశ్వరరావు పోలీసు బృందంతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. జిల్లా సర్వేయర్ అరుణ్‌కుమార్, తహశీల్దార్ రాజశేఖర్, డిఎస్‌పి పైడేశ్వరరావు స్పందిస్తూ త్వరలో ఉన్నతాధికారులతో సంప్రదించి గ్రామసభలు నిర్వహిస్తామని, అనంతరం సర్వే కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. దీంతో శాంతించిన రైతులు స్వతహాగా నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ సి పి నాయకులు నిరంజన్ రెడ్డి, టిడిపి మండలాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి, విజయ శంకర్ రెడ్డి, కాశీ ప్రతాపరెడ్డి, ఆర్ ఆర్ శ్రీనివాసులు రెడ్డి, మురళి నాయుడు , పద్మమ్మ పాల్గొన్నారు.

రూ.111.84 కోట్ల పింఛన్లు పంపిణీ

తూకివాకంలో కలెక్టర్ చేతుల మీదుగా

ప్రజాశక్తి - రేణిగుంట

రేణిగుంట మండలం తూకివాకం పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పాల్గొన్నారు. ఉదయాన్నే సచివాలయ సిబ్బంది ద్వారా వారి ఇళ్ల వద్దకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ . జిల్లాలో ఏప్రిల్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను 2,61,230 మంది ఫించన్ దారులకు సుమారు 111.84 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఎంపిడిఓ విష్ణు చిరంజీవి, తాసిల్దారు సురేష్ బాబు, గ్రామ సర్పంచ్ మునిశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

తిరుమలలో అదనపు ఈవో తనిఖీలు

ప్రజాశక్తి -తిరుమల



శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న కొబ్బరికాయలు విక్రయ కేంద్రం, టీటీడీ ప్రచురణల విక్రయ కేంద్రం, డాలర్ల విక్రయ కేంద్రాలను గురువారం ఉదయం టీటీడీ అదనపు ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరి తనిఖీ చేశారు.ముందుగా అఖిలాండం వద్ద ఉన్న కొబ్బరికాయలు విక్రయ కేంద్రంలో తనిఖీలు నిర్వహించి కొబ్బరి కాయల సైజును పరిశీలించారు. కొబ్బరి కాయల విక్రయంపై భక్తుల అభిప్రాయాలను ఆరా తీశారు.అనంతరం టీటీడీ ప్రచురణల విక్రయ కేంద్రానికి చేరుకున్న అదనపు ఈవో స్టాక్ ను పరిశీలించారు. అగరబత్తులు, పంచగవ్య ఉత్పత్తుల విక్రయాలను పరిశీలించారు. టీటీడీ డాలర్ల విక్రయ కేంద్రానికి చేరుకుని డాలర్ల విక్రయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వీజీవో సురేంద్ర పాల్గొన్నారు.

ఎంఎల్ఎకు శ్రీహరికోట రిటైర్డ్ ఎంప్లాయీస్ వినతి

ప్రజాశక్తి - సూళ్లూరుపేట

శ్రీహరికోటలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలపై విశ్రాంత ఉద్యోగులు ఎంఎల్ఎ నెలవల విజయశ్రీని కలిసి వినతిపత్రం సమర్పించారు. హోలీక్రాస్ సర్కిల్లో నిత్యం యాక్సిడెంట్లు జరుగుతున్నాయని, రైల్వేగేటు దగ్గర అండర్‌బ్రిడ్జి చాలా కాలంగా పెండింగ్‌లో ఉందని, దీనివల్ల వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రోడ్లన్నీ పూర్తిగా ఆక్రమణలకు గురవడం వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందన్నారు. ఆర్యభట్టనగర్ రోడ్డు, డ్రైనేజీ, వీధిదీపాలు, పారిశుధ్యం సక్రమంగా లేవన్నారు. సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని ఎంఎల్ఎ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

వడదెబ్బకు ఉపాధి కూలీ మృతి

ప్రజాశక్తి - వరదయ్యపాలెం

వడదెబ్బకు ఉపాధి మహిళా కూలి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది... వివరాల్లోకి వెళితే ...కంచరపాలెం గ్రామానికి చెందిన ముదులమ్మ (64) బుధవారం ఉదయం ఉపాధి పనులకు వెళ్ళింది. పని ప్రదేశంలో వడదెబ్బ తగిలి అస్వస్థతకు గురైంది. గమనించిన తోటి కూలీలు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి ఆస్పత్రికి తరలించారు. శ్రీకాళహస్తి లోని ప్రైవేట్ ఆస్పత్రి కి చికిత్స కోసం తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు మరణించి నట్లు ధవీకరించారు...ముదులమ్మ మతి కుటుంబ సభ్యులకు తీరని లోటని, ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రసాయనాలతో...మామిడి 'రసాలు'

తేరకముందే మందులతో మగ్గబెట్టేస్తున్నారు

మార్కెట్లోకి మిలమిల మెరిసేలా పండ్లు

కార్బైడ్, చైనా పొడిపై సర్వత్రా ఆందోళన

చోద్యం చూస్తున్న ఆహారతనిఖీ, విజిలెన్స్

తమకేమీపట్టనట్లు ప్రజారోగ్యశాఖ తీరు...

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్

సీజన్ ప్రారంభానికి ముందే.. మార్కెట్లోకి మిలమిల మెరుస్తూ మామిడి వచ్చేసింది. కాయలు తేరక ముందే ..రసాయనాలతో మగ్గబెట్టి రసాలంటూ దర్జాగా అమ్మేస్తున్నారు. కార్బైడ్, ఇథలీన్, చైనా ప్యాకెట్ల పొడితో రంగు తేల్చి మరీ ప్రజలకు అంటగడుతున్నారు. వీటిని తినడం వల్ల అనారోగ్యంతో పాటు, కేంద్రనాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అయినా ఆహార తనిఖీ, విజిలెన్స్ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇలా రసాయనాల వాడకాన్ని ఆహార చట్టం ప్రకారం పూర్తిగా నిషేధించినా దర్జాగా వాడేస్తూ ప్రజారోగ్యాన్ని గుల్ల చేస్తున్నా పట్టించుకోకపోవడం గమనార్హం.

పండక ముందే .. మార్కెట్లోకి !

దేశంలోనే మామిడి ఎగుమతిలో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు ప్రత్యేక స్థానం ఉంది. ఉమ్మడి జిల్లాలో సుమారు 1.25 హెక్టార్లలో ఏటా సగటున 8 లక్షల టన్నుల మామిడి దిగుబడి ఉంటోంది. అయితే జిల్లాలో మామిడి రసాలు..(బేనిషా, ఖాదర్, కాలేపాడు)లాంటి ఇంకా సరైనా బరువునే సంతరించుకోలేదు. పక్వానికి రావడానికీ ఇంకా 20 నుంచి నెల రోజుల పైనే పడుతుంది. అయినా రసాయనాలతో మగ్గించిన పండ్లు ..చిత్తూరు, తిరుపతి, పీలేరు. కాళహస్తి ప్రాంతాలలో విరివిగా మార్కెట్లోకి అందుబాటులోకి వచ్చేసింది. గతేడాదీ..ఇలా మే నెల మొదట్లోనే మామిడి పండ్లు మార్కెట్లోకి రావడంతో కొందరు ఆహార తనిఖీ, విజిలెన్స్ అధికారులు వరుసగా మామిడి దుకాణాలపై హడావుడి చేశారు. ప్రధానంగా తిరుపతి మార్కెట్ యార్డులో కొందరు దుకాణదారులపై దాడులు చేసి, తనిఖీల్లో చైనా నుంచి దిగుమతి చేసుకున్న ఇథలీన్ ప్యాకెట్లతో పండ్లను మాగబెట్టేందుకు వినియోగిస్తున్నారని గుర్తించారు. అయితే చర్యలు మాత్రం తీసుకోలేదన్న విమర్శలు వెల్లువెత్తాయి. ఈ ఏడాదీ మళ్లీ మార్కెట్లోకి విరివిగా మందులతో మగ్గబెట్టిన మామిడి వచ్చినా ఇప్పటి వరకూ అధికారులెవరూ తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటం గమనార్హం.

ప్రత్యామ్నాయ పద్ధతులున్నా...

రసాయనాల బదులు సురక్షిత పద్ధతుల్లో మాగబెట్టే విధానాలు చాలా ఉన్నా వీటిని ఆచరించడం లేదు. కార్బైడ్ వినియోగించే వారిపై కఠినంగా వ్యవహరించడంతో పాటు ప్రత్యామ్నాయ పద్ధతులపై అటు రైతులు, ఇటు వ్యాపారుల్లో అవగాహన తీసుకురావడంలో అధికారులు వైఫల్యం చెందుతుండటం శోచనీయం. మామిడిలో సహజసిద్ధంగా ఇథలీన్ ఎంజైమ్ ఉంటుంది. దీని కారణంగానే కాయలో ఉండే పిండి పదార్థం చక్కెరగా మారుతుంది. దీనివల్ల పండు మాగుతుంది. ఇది త్వరగా పక్వానికి వచ్చేందుకు ఇథరిన్ గ్యాస్‌ను వినియోగించడం ద్వారా కాయలోని సహజమైన ప్రక్రియ మరింత వేగవంతమవుతుంది. గ్యాస్ ఓ ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది. ఈ పద్ధతిని ప్రపంచ వ్యాప్తంగా ఆమోదయోగ్యమైనదిగా గుర్తించారు. వాణిజ్యపరంగా అధిక మోతాదులో కాయలు మాగబెట్టడానికి రైపనింగ్ ఛాంబర్స్‌ను వినియోగించవచ్చు. కాయలను ఛాంబర్‌లో ఉంచి 100 నుంచి 150 పీపీఎం ఇథలీన్ వాయువును వదిలి 12 నుంచి 24 గంటల పాటు తలుపులు తెరవకుండా ఉంచాలి.

అనంతరం నాలుగు రోజులలో పక్వానికి వచ్చి మంచి రంగు వస్తుంది. ఇథరల్‌లో క్యాస్టిక్ సోదా కలపడం ద్వారా గ్యాస్ రూపంలోకి మారుతుంది. దీన్ని 100 పీపీఎం మోతాదులో వదలడం ద్వారా కాయలు పక్వానికి వస్తాయి. గాలి చొరబడని పాలిథీన్ రైపనింగ్ ఛాంబర్‌లో కాయలను ఉంచితే నాలుగు రోజులలో పక్వానికి వస్తాయి. ఇలా సురక్షితమైన పద్ధతుల్లో పండ్లను మాగబెట్టే అవకాశాలున్నా ప్రజారోగ్యాన్ని దెబ్బతీసేలా రసాయనాలను విరివిగా వినియోగిస్తున్నా అధికారులెవరూ చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

ఉచిత కుట్టు మిషన్ శిక్షణ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాలపేట మండలం, ఎంపీడీవో కార్యాలయంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా తరగతులను నగరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ అధ్యక్షులు జానా వెంకటయ్య, ధనుంజయ నాయుడు, మహిళ జిల్లా నాయకురాలు లక్ష్మీ ప్రసన్న, హైమావతి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్యవేడు: సత్యవేడు మండలానికి చెందిన మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టైలరింగ్ శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి టైలరింగ్ మిషన్ ఉచితంగా ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాజి ఫించన్లు పంపిణీ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: బుధవారం ఉదయం కొర్లగుంట, సంజయ్ గాంధీ కాలనీలోని రామాలయం వద్ద 8,9 డివిజన్లకు సంబంధించిన లబ్దిదారుల ఇంటింటికి వెళ్ళి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పెన్షన్లు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పెన్షన్ ఇచ్చి మాట నిలుపుకున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్యవేడు: సత్యవేడులో గురువారం ఉదయం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వృద్ధాప్య, వితంతు, ప్రత్యేక అవసరాల వ్యక్తులకు ఫించన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాలపేటలో గురువారం ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ వృద్ధాప్య, వితంతు, ప్రత్యేక అవసరాల వ్యక్తులకు ఫించన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు మండల పరిధిలోని చెన్నూరులో గురువారం మట్టం శ్రావణి రెడ్డి సామాజిక పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నీటి సంఘం అధ్యక్షులు యరామాపు హేమ కుమార్ రెడ్డి, కటికాల శ్రీనివాసులు, కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో రాష్ట్రంలోనే తిరుపతి జిల్లా టాప్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలు తిరుపతి జిల్లా సాయంత్రం ఏడు గంటల రిపోర్టు ప్రకారం 95.54 శాతం పింఛన్ల పంపిణీ జరిగిందని డిఆర్డిఏ పిడి శోభన్ బాబు తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఉదయం 6:30 నుండి పింఛన్ పంపిణీ ప్రారంభించామన్నారు. ఏదైనా కారణం చేత పింఛన్ లబ్ధిదారు పించను తీసుకోకపోతే వారికి 2 తేదీ మధ్యాహ్నం నుండి 5 గంటల మధ్యకాలంలో సచివాలయాలలో పొందవచ్చన్నారు.

దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : 2025-26 విద్య సంవత్సరానికి, గూడూరు, ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకులం బాలికల పాఠశాల (ఇంగ్లీష్ మీడియం)లో ప్రవేశానికి, దరఖాస్తు షెడ్యూలు విడుదల చేయడం జరిగిందని ప్రిన్సిపల్ మేరీ ప్రియాత తెలియజేశారు. ఈ ప్రవేశాలకు ఎస్టి యానాది, ఎరుకల కులములకు చెందిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పాఠశాలలో ఉన్న ఖాళీలు కన్నా ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చిన యెడల అభ్యర్థుల ఎంపిక ఐటీడీఏ డిటిడబ్ల్యుఏ ప్రాజెక్టు అధికారి సమక్షంలో లాటరీ పద్ధతిలో జరుగుతుందన్నారు. ప్రవేశ దరఖాస్తు విషయంలో ఎటువంటి సందేహాలు ఉన్న ప్రిన్సిపల్‌ను సంప్రదించాలని, లేదా 6305315540, 9381646790 నెంబర్ల ద్వారా సందేహ నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.

విజయాలకు పునాది క్రమశిక్షణే

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : విద్యార్థులు విజయం సాధించాలంటే తమ గమ్యంలో వచ్చిన అడ్డంకులను ఎదుర్కొని నిలబడాలని శ్రీవిద్య సంస్థ చైర్మన్ ఉమామహేశ్వర్ పేర్కొన్నారు. పుత్తూరు, త్రినేత్ర పిరమిడ్‌లో గురువారం ఉచిత సమ్మర్ క్యాంపును డాక్టర్ ఉమామహేశ్వర్, శ్రీ విద్య ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ ఉమామహేశ్వర్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపజయాలకు కుంగిపోకుండా పట్టుదలతో ప్రయత్నించి విజయం సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఉచితంగా గ్రామర్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధ్యాన విద్యార్థి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నాగరాజు, టీమ్ సభ్యులు పురుషోత్తం శెట్టి, తిరుమల రాజు, మదన, గిరివర్మ, రాజు పాల్గున్నారు.

రేపు జాబ్ మేళా

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక మున్సిపాలిటీ, గోవిందపాలెం, శ్రీ విద్యా డిగ్రీ కళాశాలలో మేజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9:00 గంటల నుండి 30 ప్రముఖ ఎంఎన్‌సి కంపెనీలలో ఐటీ, నాన్ ఐటి మ్యానుఫ్యాక్చరింగ్ విభాగాలలో 1500 పైగా ఉద్యోగాల నియామకం చేయనున్నట్లు మేజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్లేస్మెంట్ అధికారి పి.వెంకట ప్రసాద్ తెలియజేశారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలలోని ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, ఫార్మసీ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, ఎం.బీ.ఏ, యం.సి.ఎ కోర్సులు పూర్తిచేసిన నిరుద్యోగ యువత ఈ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకోసం 7780323736, 9966000801, 9885190475 ఫోన్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

నాయుడుపేట మునిసిపల్ మేనేజర్‌గా ఉరుకుందమ్మ

ప్రజాశక్తి - నాయుడుపేట: తిరుపతి జిల్లా, నాయుడుపేట మున్సిపల్ శాఖ మేనేజర్‌గా ఎం.ఉరుకుందమ్మ గురువారం బాధ్యతలు చేపట్టారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఈమెకు రెండు రోజుల క్రితం గ్రేడ్ -3 మేనేజర్‌గా పదోన్నతి కల్పిస్తూ నాయుడుపేట మున్సిపాలిటీకి బదిలీ చేశారు. ఈమె 2006వ సంవత్సరంలో జూనియర్ అసిస్టెంట్‌గా పదవీ బాధ్యతలు చేపట్టి, కర్నూలు జిల్లా ఆదోని మున్సిపాలిటీలో 2013 దాకా 7 యేళ్ళ పనిచేశారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతిపై కర్నూలు జిల్లా లోనే ఎమ్మిగనూరులో రెండు సార్లు, ఆదోని మున్సిపాలిటీలో ఒకసారి పని చేశారు. ప్రస్తుతం మేనేజర్‌గా పదోన్నతి లభించగా నాయుడుపేటలో మేనేజర్‌గా మొదటి పోస్టింగ్‌లో చేరారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లాతో సహ పలువురు మునిసిపల్ సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

అందుబాటులో ముప్పు



- నాలుగు అడుగుల ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్
- పాఠశాల ఎదుట రెండడుగుల ఎత్తులో ఫ్యూజులు
- ఉపాధ్యాయనగర్ వాసులకు పొంచిఉన్న ప్రమాదం
- ప్రమాదం జరగక ముందే స్పందించండి సారూ...

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): అది వేలాదిమంది ప్రజలు నిత్యం వాహనాలలో, నడక మార్గంలో సంచరించే ప్రధాన రహదారి, పాఠశాలలు, హోటళ్లకు వెళ్లే మార్గం, అవేకాక సాఫ్ట్వేర్ కంపెనీలు కూడా ఈ ప్రాంతంలో ఉన్నాయి. ఉద్యోగస్తులు, చిన్నపిల్లలు ఉండే ఈ పాఠశాల మార్గంలో విద్యుత్ శాఖ అధికారులు ప్రమాదకరంగా ట్రాన్స్ ఫార్మర్లు ఉదని తెలిసినా పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. గతంలో ఈ ప్రాంతంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తిరుమల నంబి మార్గం(కొత్త రోడ్డు) నిర్మించడంతో ఎత్తులో ఉన్న ట్రాన్స్ ఫార్మర్లు ఇప్పుడు నాలుగు అడుగుల ఎత్తుకు అందే విధంగా చేరుకున్నాయి. పొరపాటున చిన్న పిల్లలు తాకితే పెద్ద ప్రమాదమే జరిగే అవకాశం ఉంది. ఇదే ప్రధాన మార్గంలో ప్రముఖ పాఠశాల కూడా ఉంది. పాఠశాల ముందు భాగంలోనే రోడ్డుకు ఆనుకొని విద్యుత్ పోల్‌కు మీటర్, ఫీజు బాక్సు ఒకటిగా అమర్చి ఉన్నాయి. ఇంత ప్రమాదకరంగా విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్లు, మీటర్, ఫీజు బాక్సును ఉంచడం పట్ల స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

ఈ మార్గంలో చేతికి అందేలా ఉన్న ట్రాన్స్ ఫార్మర్లతో ప్రమాదం పొంచి ఉంది. చిన్నపిల్లలు రోడ్డు వెంబడి ఆడుకుంటూ వెళ్లి పొరపాటున ట్రాన్స్ ఫార్మర్‌ను తాకితే విద్యుత్ ఘాతానికి గురయ్యే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డులో ప్రయాణించేటప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే వాహనం అదుపుతప్పి ట్రాన్స్ ఫార్మర్ల మీదకు వెళితే పెద్ద ప్రమాదమే జరిగే అవకాశం ఉంది. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ల, ఫీజు బాక్సుల ఎత్తు పెంచాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

త్వరలోనే సమస్య పరిష్కరిస్తాం

ఉపాధ్యాయ నగర్ ప్రధాన మార్గంలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ల, ఫ్యూజు బాక్సుల ఎత్తు పెంచడానికి తగిన ఎస్టిమేషన్స్ వేసి త్వరలోనే సమస్య పరిష్కరిస్తాం. సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్‌తో ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపుతాం.

- ప్రసాద్, ఏడీఈ, ఏపీఎస్పీడీసీఎల్, తిరుపతి.

టీటీడీ పరిధిలో భద్రతపై ఎస్పీ సమీక్ష

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : తిరుమల తిరుపతి దేవస్థానం భద్రత ఏర్పాట్లకు సంబంధించిన పోలీసు అధికారులు, టిటిడి విజిలెన్స్ అధికారులు, ఆక్టోపస్, ఇంటెలిజెన్స్ అధికారులతో జిల్లా పోలీసు కమాండ్ కంట్రోల్ రూంలో జిల్లా ఎస్పీ, టీటీడీ సీఓఅండ్ ఎస్ ఓ హర్షవర్ధన్ రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమలలో ఉన్నటువంటి వెడ్డింగ్ కాంట్రాక్టు లేబర్ కాంట్రాక్టు తనిఖీలను చేయాలని సూచించారు. ప్రతి రోజు విజిలెన్స్ అధికారులు ఒక సెక్టార్ హాకర్స్‌ను తనిఖీ చేసి ఆధార్ కార్డు పరిశీలించాలన్నారు. హాకర్స్‌ను నిత్యం తనిఖీలు చేయాలని హాకర్స్‌గా ఆథరైజేషన్ లేనటువంటి వాళ్ళని ఎట్టిపరిస్థితుల్లో తిరుమలలో ఉంచరాదని సూచించారు. తిరుపతి, తిరుమలలో నిత్యం తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అర్ధరాత్రి సమయం దాటిన తరువాత రోడ్డు మీద తిరుగుతున్న కొత్తవారి ఫింగర్ ప్రింట్స్ తీసుకుని తనిఖీలు చేయాలన్నారు. తిరుమల ఘాట్ రోడ్డులో కొండ మీదు కు వెళ్ళి మార్గంలో 3 సిసి కెమెరాలు.. కొండ దిగుతున్న మార్గంలో 3 సిసి కెమెరాలు ఏర్పాటు చేసి నిత్యం వాహనాలను పరిశీలిస్తున్నామన్నారు. తిరుమలలో పని చేస్తున్న నిర్మాణంలో ఉన్న కూలీలను పోలీసు సిబ్బంది, విజిలెన్స్ సిబ్బంది నిరంతరంగా తనిఖీ చేయాలని సూచించారు. జిల్లాల మధ్య సమాచారం ఉంటే నేరస్తులను పట్టుకోవడం తోపాటు వారి కదలికలపై నిఘా పెట్టి నేరస్థులని పట్టుకోవడం సులభతరమవుతుందన్నారు. సిబ్బంది నేరస్థుల షెల్టర్ జోన్స్ ఏర్పాటుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. కీలక ప్రదేశాల్లో నిరంతరం తనిఖీలు నిర్వహించాలన్నారు. గూడ్స్ వెహికల్ ను అలిపిరిలో సాంకేతిక పరిజ్ఞానం తోపాటు మాన్యువల్‌గా కూడా తనిఖీలు చేయాలని ఆదేశించారు. తిరుపతిలో ఉన్న ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారి గుర్తించి, వారి వద్ద ఉన్న గుర్తింపు కార్డులతో పాటు వారి అడ్రస్సులను నిరంతరం సేకరించాలన్నారు. ఆయా పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న ప్రతి చిన్న షాపు డేటా తోపాటు మీ మీ స్టేషన్ల పరిధిలో ఉన్న పెద్ద పెద్ద నిర్మాణాల పైన నిఘా ఉంచాలన్నారు. నిత్యం హోంస్టేలు, లాడ్జిలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. ఇళ్లను అద్దెలకు ఇప్పించే బ్రోకర్స్‌తో మీటింగ్ నిర్వహించాలని, బాడుగు ఫారంలో డేటా సర్వే సేకరించాలని అధికారులను ఆదేశించారు. తిరుపతిలో చిన్న ఘటన జరిగినా దాని ప్రభావం ఎక్కువగా ఉంటుందని, విధి నిర్వహణలో ఉన్న అన్ని శాఖల సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తిరుమలకు వెళ్లే అన్ని మార్గాల వద్ద పటిష్టమైన భద్రత, నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి మనోహచారి, రామకృష్ణ, డీఎస్పీ భక్తవతలం, రామకృష్ణ చారి, రవీంద్రారెడ్డి రామాకిషోర్, మురళి మోహన్ రావు, ,విజిలెన్స్ అధికారులు, ఇంటెలజెంట్స్, ఆక్టోపస్ అధికారులు పాల్గొన్నారు.

సారా రహిత జిల్లాగా తిరుపతి : కలెక్టర్ వెంకటేశ్వర్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర ప్రభుత్వం నాటు సారా నిర్మూలన కోసం నవోదయం 2.0 జీవో జారీ చేసిందని, ఇందులోని మార్గదర్శకాల ప్రకారం తిరుపతి జిల్లా పరిధిలో ఉన్న మండలాలలో, గ్రామాల లో నాటుసార వలన కలిగే దుష్ప్రభావాలను ప్రభావవంతంగా ప్రజల్లోకి అవగాహన కార్యక్రమాలతో తీసుకుపోవడంతో మార్పు వచ్చిందని, దీంతో తిరుపతి జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్లో పోలీస్ అధికారులతో, జిల్లా ఫారెస్ట్ అధికారి వివేక్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ విజయ్ శేఖర్, తిరుపతి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి నాగమల్లేశ్వర్ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నవోదయం 2.0లో భాగంగా జిల్లాలోని చంద్రగిరి, శ్రీకాళహస్తి, పుత్తూరు, నాగలాపురం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏడు మండలాలు, 18 గ్రామాలను నాటు సారా కలిగివున్న గ్రామాలుగా గుర్తించి, గడిచిన 3 నెలలుగా ఈ గ్రామాలలో రెవెన్యూ, పంచాయతీరాజ్, అటవీశాఖల ఆధ్వర్యంలో నిఘా ఉంచి 153 మంది పాత నేరస్తులను బైండోవర్ చేశామన్నారు. సారా తయారీ స్థావరాలపై ఆకస్మిక దాడులు నిర్వహించి, కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాలను చేస్తూ అనుమానస్పద ఇళ్లను ఆకస్మిక సోదాలు నిర్వహించామన్నారు. వీటన్నింటి తర్వాత తిరుపతి జిల్లాలోని 18 గ్రామాలను నాటు సారా రహిత గ్రామాలుగా, 7 మండలాలను నాటు సారా రహిత మండలాలుగా గుర్తించడంతో తిరుపతి జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా ప్రకటించడం జరిగిందన్నారు. మార్పు వచ్చిన గ్రామాలపై నిరంతర నిఘా కొనసాగాలని, నాటు సారా పునరుత్పత్తి చర్యలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎక్సైజ్ ఏఈఎస్ వాసుదేవచౌదరి, అదనపు ఎస్పి రవిమనోహరాచారి, నాలుగు ఎక్సైజ్ స్టేషన్లో ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉగ్రదాడికి నిరసన

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళి అర్పిస్తూ, పుత్తూరు ఏపీజిటిఏ తాలూకా ఉద్యోగులు గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఏపీజిఈఏ అధ్యక్షులు రవికుమార్, తాలూకా కుటుంబ సభ్యులతో కలిసి నిరసన చేశా రు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మోహన్ బాబు, పుత్తూరు విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గుణశేఖర్ రెడ్డి, కార్య నిర్వాహక కార్యదర్శి శ్రీహరి రాజు, ఉప కార్యదర్శి శ్రీనివాసులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఏపీజి ఈఏ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

ప్రభుత్వాలు మారుతున్నా పరిష్కారం శూన్యం

సెప్టెంబర్ 1న విజయవాడలో పెన్షన్ మార్చ్: బాజీ పఠాన్

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న సిపిఎస్ ఉద్యోగులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర వ్యాప్తంగా మూడున్నర లక్షలకు పైగా ఉన్న సిపిఎస్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నప్పటికీ పరిష్కారం చూపడం లేదని, ప్రభుత్వాలు మారుతున్న సిపిఎస్ ఎంప్లాయిస్ ఎదుర్కొంటున్న సమస్యలకు ఎటువంటి హామీ లభించడం లేదని ఏపీసిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బాజీ పఠాన్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దశాబ్ద కాలంగా సిపిఎస్ వద్దు పాత పెన్షన్ పద్ధతిని అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా అనేక కార్యక్రమాలను నిర్వహించామన్నారు. గత ప్రభుత్వ హాయంలో వారంలో చేస్తానన్న వారు, వారిచ్చిన హామీలు అడిగితే అక్రమ కేసులు బనాయించారన్నారు. అక్రమ కేసులు పెట్టారని నేటి ముఖ్యమంత్రి చంద్రబాబుకు మొరపెట్టుకుంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అక్రమ కేసులు ఎత్తివేస్తామని, కొన్ని కేసులు మాత్రమే ఎత్తేసి నిమ్మకుండీ పోయారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒకే పనికి నాలుగు రకాల పింఛన్లు అమలు చేస్తున్నారన్నారు. కొన్ని రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానాన్ని అక్కడి ఉద్యోగులు సాధించుకున్నారని, మరి ఆంధ్రప్రదేశ్‌లో సిపిఎస్ ఎంప్లాయిస్ గోడు ప్రభుత్వ పెద్దలకు వినబడలేదా అని ప్రశ్నించారు. సిపిఎస్ అమలులో భాగంగా 90 శాతం డిఏను నగదు రూపంలో ఇవ్వాల్సి ఉండగా గత ఆరు సంవత్సరాలుగా ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవోల కాల పరిమితి కూడా ముగిసిపోయిందని గుర్తు చేశారు. పాత పెన్షన్ విధానం సాధించుకోవడం కోసం కార్యాచరణలో భాగంగా ప్రథమంగా చిత్తూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లకు సిపిఎస్ ఎంప్లాయిస్ ఎదుర్కొంటున్న సమస్యలను వినతి రూపంలో సమర్పించామన్నారు. దశలవారీగా సిపిఎస్ ఎంప్లాయిస్ పోరాటాలు సాగుతాయని, అప్పటికి ప్రభుత్వం దిగి రాకపోతే సెప్టెంబర్ 1న విజయవాడలో పెన్షన్ మార్చ్ నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ మార్చ్ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఏపీసిపిఎస్ఈఏ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రామాంజనేయులు యాదవ్, సహాధ్యక్షులు చీర్ల కిరణ్, రామనరసింహ, మహిళా అధ్యక్షురాలు గుంటూరు రేఖ, తిరుపతి జిల్లా అధ్యక్షులు వంకీపురం పవన్ పాల్గొన్నారు.

దళితుల గుడిసెలు తొలగింపుకు యత్నం

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిని కనమనంబేడు గ్రామానికి చెందిన దళితులు గత కొంతకాలంగా ఆ భూమిలో తమకు పట్టాలివ్వాలని తాసిల్దార్ కార్యాలయం ఎదుట 30 రోజులుగా ధర్నా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం వారు మూకుమ్మడిగా ఆ భూమిలో గుడిసెలు వేయడంతో, సమాచారం అందుకున్న రెవెన్యూ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని గుడిసెలను తొలగించడానికి ప్రయత్నించారు. దళితులు గుడిసెలు తొలగిస్తే ప్రాణ త్యాగానికైనా సిద్ధమని హెచ్చరించడంతో రెవెన్యూ సిబ్బంది వెనుదిరిగి, తాసిల్దార్ భారతికి విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ చంద్రబాబు నాయుడు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లయ్య, వీఆర్వోలు బాలమురళి, తేజ, వెంకటేశ్వర్లు, జగదీష్, సర్వే, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తిప్పారెడ్డికి అభినందన

ప్రజాశక్తి - క్యాంపస్ : డాక్టర్ అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్స్టిట్యూట్ అధినేత తిప్పారెడ్డి తమిళనాడులోని భారత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లా విభాగంలో పీహెచ్డీ సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించినందుకు ఆ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ తిప్పారెడ్డిని న్యాయ కళాశాలలో కలిసి అభినందనలు తెలిపారు. డాక్టర్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ స్నేహశీలి, మృదు స్వభావి పేద బడుగు బలహీన విద్యార్థుల ఆశాజ్యోతి తిప్పారెడ్డి డాక్టరేట్ ఆదుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. 15 వేల మంది న్యాయవాదులు, 60 మంది జడ్జీలు, 90 మంది లా అధికారులను ఈ సమాజానికి అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.

పుణ్యక్షేత్రాల్లో భద్రతా లోపాలపై.. ఎంపీ ఫిర్యాదు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : రాష్ట్రంలోని ముఖ్యమైన దేవాలయాల్లో పరిపాలనా లోపాలు, తరచూ జరుగుతున్న భద్రతా వైఫల్యాలపై సమగ్ర విచారణ చేపట్టాలని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి లేఖ రాశారు. విశాఖపట్నం, సింహాచలం దేవాలయంలో చందనోత్సవం జరుగుతున్న సమయంలో గోడ కూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని ఆ లేఖలో ప్రస్తావించారు. గోడ నిర్మాణంలో సరైన ఇంజనీరింగ్ పద్ధతులు పాటించక పోవడం, నాణ్యత లేని మెటీరియల్ ఉపయోగించడం వంటివి నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పలు క్షేత్రాలలో ఇటీవల జరిగిన సంఘటనలని ఈ లేఖలో వివరించారు. శ్రీకాకుళం జిల్లా, శ్రీకూర్మం, కూర్మనాథ స్వామి ఆలయంలో భక్తులు పవిత్రంగా బావించే అరుదైన నక్షత్ర తాబేళ్లు అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించడం, పోస్టుమార్టం చేయకుండానే వాటిని దహనం చేయడం చట్టాలను, సంప్రదాయాలను ఉల్లంఘించడమేనని తెలిపారు. తిరుమలలో భద్రతా వ్యవస్థ పూర్తిగా తలకిందులైందని, జనవరి 8న వైకుంఠ ద్వార దర్శన కౌంటర్ల క్యూ లైన్లలో జరిగిన తొక్కిసలాట తర్వాత కూడా టీటీడీ పరిపాలనలో ఎలాంటి మార్పు రాకపోవడం బాధాకరమన్నారు. ఇటీవల కాలంలో మూడంచెల భద్రతా వ్యవస్థను దాటి ఒక భక్తుడు పాదరక్షలతో శ్రీవారి ప్రధాన ద్వారం వరకు వెళ్లడం వ్యవస్థలోని లోపాలని ఎత్తి చూపారు. టిటిడి గోశాలలో 100 కంటే ఎక్కువ గోవులు మరణించిన ఘటన గురించి ప్రస్తావిస్తూ గోశాల నిర్వహణలో నిర్లక్ష్యం, గోవులకి నాణ్యతలేని దాణా అందించడం, వైద్య సేవల లోపం, అజాగ్రత్త వెరసి గోవుల మరణానికి కారణమయ్యాయని ఇవన్నీ కూడా పాలనా విఫలాలేనని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భద్రతా వైఫల్యాలపై వెంటనే ప్రత్యేక విచారణకు ఆదేశించాలని, బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకి విజ్ఞప్తి చేశారు. భక్తుల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు, భద్రతను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వ జోక్యం అవసరమని ఎంపీ అభిప్రాయపడ్డారు. భారత దేశం ఆధ్యాత్మిక వారసత్వాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరి మీద ఉందని ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి తెలియజేశారు.

క్రైం న్యూస్

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం, రెండో గేటు వద్ద గుర్తుతెలియని వ్యక్తి (34) మృతి చెంది ఉండడాన్ని గురువారం స్థానికులు గుర్తించి వన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలిం చారు. మృతుడు నలుపు రంగు లోయర్, బ్లూ, లేత పచ్చ రంగు గడులు కలిగిన షర్ట్ దరించి ఉన్నాడు. తాపీ మేస్త్రి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లుగా తెలుస్తోందని పోలీసులు భావిస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు 9440796762, 9849718530 నంబర్లకు సమాచారం అందించాల్సిందిగా సిఐ గోపి కోరారు.

స్నానానికి వెళ్లి యువకుడు మృతి

నవీన్ (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి - చిట్టమూరు: యువకుడు నీటి గుంటలో స్నానానికి వెళ్ళి మృతి చెందిన ఘటన తిరుపతి జిల్లా, చిట్టమూరు మండలం, పల్లంపర్తిలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు పల్లంపర్తికి చెందిన బట్ట మస్తానయ్య కుమారుడు, బట్ట నవీన్ (23) గురువారం మధ్యాహ్నం గ్రామం లోని మంచి నీళ్ల గుంటలో స్నానానికి వెళ్ళి ఈత రాకపోవడంతో గుంట అడుగు భాగానికి వెళ్ళి బురదలో చిక్కుకుపోయాడు. గ్రామస్థులు గమనించి బయటకు తీయగా అప్పటికే యువకుడు మృతి చెందినట్లు గ్రామస్థులు తెలియజేశారు. విషయం తెలుసుకుని ఎస్ఐ పి.బలరామయ్య సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పట్టపగలే వ్యక్తి హత్య

ప్రజాశక్తి - రామచంద్రాపురం (పాకాల): చంద్రగిరి నియోజకవర్గంలోని పాకాల మండలం దామలచెరువులో పట్టపగలు వ్యక్తి హత్యకు గురి కావటం కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు, దామలచెరువుకు చెందిన వేణుగోపాల శెట్టి కుమారుడు ఎస్. అశోక్ కుమార్ (52) గురువారం ఉదయం సుమారు 9:30 గంటలకు హత్యకు గురయ్యాడు. అశోక్ కుమార్‌కు మెడికల్ షాప్‌తో పాటు మామిడి కాయల వ్యాపారం కూడా ఉంది. మృతుడి భార్య నర్స్‌గా పని చేస్తూవుంది. భార్యను ఆసుపత్రిలో దించి తిరిగి బైక్‌పై తిరిగి వస్తున్న నేపథ్యంలో దుండగులు రాయితో కొట్టి కింద పడవేసారు. విచక్షణా రహితంగా కత్తులతో పొడిచి హత్య చేసారు. హత్య చేసిన అనంతరం మృతుని ఒంటిపై ఉన్న బంగారాన్ని దుండగులు దోచుకెళ్లారు. పాకాల సీఐ యం.సుదర్శన ప్రసాద్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. హత్య జరిగిన తీరును పరిశీలించారు. మృతదేహం వద్ద ఆధారాల కోసం పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

బైక్ ఢీకొని వ్యక్తి మృతి

శీనయ్య (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి -కోట : కోట మండలం, తిన్నెలపూడి గ్రామ పంచాయతీ, నారు మిట్ట గిరిజన కాలనీకి చెందిన పొన్నూరు శీనయ్య (42) వెంకన్నపాలెం గ్రామ పంచాయతీలోని వెంకన్నపాలెం అడ్డరోడ్డు వీరారెడ్డి సత్రం రోడ్డు మార్గంలో కూలి పనులకు వెళ్లి బుధవారం సాయంత్రం తిన్నెలపూడి గిరిజన కాలనీకి బైక్‌పై వెళుతుండగా, వెంకన్నపాళెం గ్రామానికి చెందిన మనపాక వెంకటరమణయ్య బైకుతో ఢీకొట్టడంతో శీనయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గుర్తించి ఆయనను కోట పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరు నారాయణ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శీనయ్య మృతిచెందాడు. కోట ఎస్సై పవన్ కుమార్ వెంకట రమణయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.వారి కుటుంబాన్ని ఆదుకోవాలని, గిరిజన కాలనీ వాసులు వేడుకున్నారు.

సమాన పరిహారం అందించండి : రైతులు

ప్రజాశక్తి -కోట : క్రిస్ సిటీ ప్రాజెక్టు నిర్మాణం కోసం భూమి కోల్పోయిన ఆయా రైతులు అందరికీ ప్రభుత్వం నుండి అందే పరిహారం సమానంగా ఉండాలని కొత్తపట్నం పంచాయతీ రైతులు విన్నమాల శ్రీనివాసులు, ఉప్పల ఆదినారాయణలు కోరారు. గురువారం కోట మండలం, కొత్తపట్నం పంచాయతీ పరిధిలో ఉన్న క్రిస్ సిటీ నిర్మాణం కోసం భూమి కోల్పోయిన రైతులందరూ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ గతంలో రైతులకు ఒకే పరిహారం ఇవ్వాలని చెప్పారన్నారు. అయితే ప్రస్తుతం పలు రకాలుగా పరిహారం అందేలా అధికారులు చెప్తున్నారని తెలిపారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు నిర్మాణం చేపట్టడానికి మేము వ్యతిరేకం కాదనీ, అయితే భూమి కోల్పోతున్న వారికీ పరిహారం అందజేయడంలో తేడాలు లేకుండా అందరికీ సమానంగా ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా రికార్డులు సక్రమంగా లేవని చెప్పడం సరికాదని, ప్రస్తుతం ఆయా రికార్డులను పరిశీలించి సక్రమంగా ఉంటేనే న్యాయం చేయాలని కోరారు. అధికారులు రైతుల ఒరిజినల్ రికార్డులు పరిశీలించి న్యాయం చేయాలన్నారు.

ఏబికేఎంఎస్ 1897 ప్రతినిధుల నియామకం

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్ : అఖిల భారతీయ క్షత్రియ మహాసభ 1897- రాయలసీమ ప్రాంత ప్రధాన కార్యదర్శిగా సుందర్ కుమార్ రాజు, కోశాధికారిగా గుండ్రాజు సుకుమార్ రాజులను నియమించారు. ఈ మేరకు ఆ సంఘ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రాజు, ప్రధాన కార్యదర్శి కోనేటి రవిరాజు, కోశాధికారి శివకుమార్ రాజు, తిరుపతి జిల్లా అధ్యక్షులు జి.రామచంద్రరాజుల చేతుల మీదుగా వారికి నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు నెలల్లో జరగబోవు దక్షిణ భారతదేశ అఖిల భారతీయ క్షత్రియ మహాసభ 1897 జాతీయ సదస్సుకు హాజరయ్యే ఉత్తర భారతదేశ, రాష్ట్రాల ప్రతినిధులకు సంపూర్ణ సహకారం అందించి సదస్సు విజయవంతానికి కృషి చేస్తామన్నారు. ఈ సభను తిరుపతిలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సదస్సుకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని క్షత్రియ నాయకులు, సోదరులు హాజరై సలహాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు బాలసుబ్రమణ్యం రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి చంద్రబాబు మాజీ జడ్పిటిసి సురేష్ బాబు రాజు, మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశులు సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న వెంకటేశులు పదవీ విరమణ సభను ఘనంగా నిర్వహించారు. గురువారం పుత్తూరు, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారులు బి.తిరుమల రాజు, బాలసుబ్రమణ్యంల ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ వెంకటేశులు ఉత్తమ సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగలాపురం ఎంఈఓ బాబయ్య, వడమాల పేట ఎంఈఓ తులసి రామ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచపాలెం ప్రధానోపాధ్యాయులు కుమార్ వేలు, ఈ.కె.పాలెం ప్రధానోపాధ్యాయులు హరినాథ్, మెయిన్ స్కూల్ మురళి, పుత్తూరు మండల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'శ్రామిక శక్తి'కి వందనం

పాకాలలో..

వాడ వాడలా ఘనంగా మేడే వేడుకలు..

తిరుపతి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్మికులకు దుస్తుల పంపిణీ

కెవిబి పురం లో..

తిరుపతి కొర్లగుంటలో..

తిరుపతి బిటిఆర్ కాలనీలో..


సత్యవేడులో..

తిరుపతి ఈఎస్ఐ అసుపత్రిలో..

కార్మిక హక్కులను సద్వినియోగం చేసుకోండి : హేమాచారి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : కార్మిక హక్కులను సద్వినియోగం చేసుకోవాలని పుత్తూరు కార్మిక శాఖ అధికారి హేమాచారి పేర్కొన్నారు. మేడే పురస్కరించుకుని సీనియర్ సివిల్ జడ్జి ఎస్‌సి రాఘవేంద్ర ఆదేశాల మేరకు మండల్ న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో నారాయణవనంలోని పరిశ్రమలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గాలి సురేష్‌బాబు మాట్లాడుతూ కార్మికులు తమ హక్కులను తెలుసుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాజేష్ పాల్గొన్నారు. అనంతరం శ్రామిక్ కార్డులను పంపిణీ చేశారు.

మెకానిక్‌ల సమస్యలు పరిష్కరిస్తాం

రక్తదానం చేసిన అసోసియేషన్ సభ్యులకు ధ్రువ పత్రాలు అందజేస్తున్న దశ్యం

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం): మోటార్ వాహనాల మరమ్మతులు చేస్తూ వృత్తిపరంగా శ్రమిస్తున్న మెకానిక్ కుటుంబాల సంక్షేమానికి కృషి చేస్తామని టిడిపి ఇన్‌ఛార్జి మన్నూరు సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ గొల్ల నరసింహయాదవ్ హామీ ఇచ్చారు. మేడే పురస్కరించుకుని యూత్ హాస్టల్లో ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంకు ద్వారా 60 మంది స్వచ్ఛంద రక్తదానం చేశారు. మోహన్, ఎన్ఆర్ బాష పాల్గొన్నారు.

ఎస్వీయూలో పక్షిమిత్ర అభియాన్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో స్టూడెంట్స్ ఫర్ డెవలప్మెంట్, తిరుపతి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారంవిద్యార్థులతో కలిసి "పక్షి మిత్ర అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజానికి, పర్యావరణానికి హాని కలిగించే ఒక్క సారి వినియోగించే ప్లాస్టిక్ బాటిల్స్‌ను సేకరించి వాటిని నీటి పరికరాలుగా తయారు చేసి వాటిలో నీరు, ఆహారం ఏర్పాటు చేసి, విశ్వవిద్యాలయంలోని చెట్లకు వాటిని అమర్చటం జరిగింది." సేవ్ బర్డ్స్ సేవ్ ఎన్విరాన్మెంట్ " అనే నినాదంతో పక్షులు వేసవి కాలంలో నీరు,ఆహారం కోసం పక్షులు ఇబ్బంది పడకుండా తమ జీవనాన్ని సాగించే వీలు ఉంటుంది. తద్వారా పర్యావరణం కూడా కాపాడిన వారము అవుతాము.ఈ కార్యక్రమంలో రమణయ్య, తిరుపతి నగర అధ్యక్షులు లక్ష్మీనారాయణ, పూజారి రాఘవేంద్ర, సురేంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ సీతారామ కల్యాణం

కల్యాణోత్సవంలో అన్న ప్రసాద వితరణ

ప్రజాశక్తి -కోట : కోట మండలం, తిన్నెలపూడి గ్రామంలోని, శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ సీతారామ థార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు రామిరెడ్డి వేంకటరామిరెడ్డి, హైమావతమ్మ, మధు కిరణ్ రెడ్డి, లావణ్యల కుటుంబ సభ్యులు ఆర్థిక సౌజన్యంతో మాసం మాసం శ్రీవారి కల్యాణ మహోత్సవంలో భాగంగా సంస్థ ప్రతినిధులు, తిరుపతి జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు దీవి అనంతాచార్యులు శ్రీ వైఖానస ఆగమోక్తంగా కళ్యాణం జరిపించారు. కళ్యాణం అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం, గండవరం. సుష్మారెడ్డి రితీష్ సాయి రెడ్డిలు 300 మందికి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకురాలు గండవరం సుష్మా రెడ్డి, అరసి నరేష్ శర్మ,కోన సాయిబాబు స్వామి, నులక కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

స్ట్రీట్ లైట్స్ ఆన్

వీధి లైట్లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

ప్రజాశక్తి - పిచ్చాటూరు: పిచ్చాటూరు మండలం, నీరువాయి బీసీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్లను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెటింగ్ చైర్మన్ డి.ఇలంగోవన్ రెడ్డి, పద్దు రాజు, అరుణ్ ప్రకాష్, కరివర్ధన్, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీచ్ కబడ్డీ పోటీలకు గూడూరు విద్యార్థిని

బీచ్ కబడ్డీ పోటీలకు ఎంపికైన దీపిక

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : రాష్ట్ర స్థాయి బీచ్ కబడ్డీ పోటీలకు గూడూరు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి దీపిక ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం మాధవి లక్ష్మి తెలిపారు. ఇటీవల నెల్లూరు జిల్లా, కావలి, తుమ్మలపెంట బీచ్ వద్ద జరిగిన మహిళల బీచ్ కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన దీపిక రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. మే 3 నుండి 6 వ తేది వరకు కాకినాడలో జరిగే 12వ అంతర జిల్లాల బీచ్ కబడ్డీ టోర్నమెంట్‌లో దీపిక పాల్గొననున్నట్లు తెలిపారు. క్రీడాకారిణికి మ్యాజిక్ బస్ ఫౌండేషన్ సంస్థ సహకారం అందిస్తోందని హెచ్‌ఎం మాధవి తెలిపారు. దీపకను హెచ్‌ఎం మాధవి లత, పిడి విజయలక్ష్మి తదితరులు అభినందించారు.

అమరావతికి కూటమి నాయకులు

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: అమరావతి పునర్నిర్మాణంలో భాగంగా శుక్రవారం విజయవాడలో జరగబోయే కార్యక్రమానికి బుచ్చినాయుడు కండ్రిగ మండలానికిచెందిన తెలుగుదేశం మండల ప్రెసిడెంట్ సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో నాయకులు ప్రయాణమవనున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ నాయుడు మాట్లాడుతూ ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబుల చేతుల మీదగా అమరావతి పునర్నిర్మాణ ప్రారంభోత్సవం జరుగనున్నందున, తాము అమరావతకి వెళుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చినాయుడు కండ్రిగ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

మజ్జిగ పంపిణీ చేస్తున్న వన్ టౌన్ సీఐ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల వద్ద పట్టణ ప్రజల సౌకర్యార్థం ఆటో యూనియన్ సౌజన్యంతో గురువారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. వన్ టౌన్ సిఐ ముఖ్య అతిథిగా హాజరై మజ్జిగ, మంచినీరు పంపిణీ చేశారు. వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని పాదచారులు, వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు ముందుకొచ్చిన ఆటో యూనియన్ నాయకులను అభినందించారు.